# BHARAT RASHTRA SAMITHI LEGISLATURE PARTY

ASSEMBLY BUILDING, HYDERABAD - 500 004.
Phone : 040 66101313, ext. 1257 & 1259 Cell : 9949411222

**గౌరవ శాసనసభాపతి గారికి** **తేది:18-12-2024**

**తెలంగాణ శాసనసభ ,**

**హైదరాబాద్.**

విషయం : **ప్రస్తుత శాసన సభ సమావేశాల్లోనే ఫార్ములా-ఈ రేస్ అంశంపై చర్చించడం గురించి**

ఆర్యా ,

ఫార్ములా-ఈ రేస్ వ్యవహారంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొన్ని నెలలుగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం మీద, ముఖ్యంగా మా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ గారి మీద అనేక నిరాధార అరోపణలు చేస్తున్నది. ఇదే విషయం మీద ఈ వారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో గంటన్నర సేపు చర్చ కూడా జరిగినట్టు వార్తా కథనాలు వచ్చాయి. ఇదే అంశం మీద కేసులు నమోదు చేస్తామని, గవర్నర్ ఆమోదం వచ్చిందని రకరకాల లీకులు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి మీడియాకు ఇస్తున్నారు.

ప్రస్తుతం శాసన సభ సెషన్‌లో ఉన్నది కనుక ఈ అంశం మీద నాలుగు గోడల మధ్య చర్చ కన్నా రాష్ట్ర శాసన సభలో నాలుగు కోట్ల మంది ప్రజల ముందు చర్చ జరిగితే నిజానిజాలు ఏమిటో అందరికీ తెలుస్తాయి.

తెలంగాణ రాష్ట్రానికి, హైదరాబాద్ నగరానికి మంచి జరగాలనే సదుద్దేశంతో గత ప్రభుత్వం ఫార్ములా-ఈ రేస్ నిర్వాహకులతో ఒక ఒప్పందం చేసుకున్నది. 2023లో విజయవంతంగా రేస్ జరిగి అన్ని వర్గాల మన్ననలు అందుకున్నది. ఈ రేస్ వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు సుమారు రూ.700 కోట్ల రూపాయల లబ్ది చేకూరింది అని నీల్సన్ సంస్థ నివేదిక స్పష్టం చేసింది. 2024లో మరో దఫా రేస్ జరగవలసి ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే దాన్ని ఏకపక్షంగా రద్దు చేయడం జరిగింది. అప్పటి నుండి రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా ఈ రేస్ గురించి అనేక అవాస్తవాలను మీడియా ద్వారా ప్రచారం చేసి, ఇందులో ఏదో జరిగింది అనే అపోహలు సృష్టించే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నది.

నిజానికి ఫార్ములా-ఈ రేస్ ఒప్పందం అంతా పారదర్శకంగా జరిగింది. రేస్ నిర్వాహకులకు చెల్లింపులు కూడా పారదర్శకంగానే జరిగాయి అని ఇదివరకే కేటీఆర్ గారు వివరంగా చెప్పడం జరిగింది. అయినా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం దుష్ప్రచారం మానడం లేదు.

# BHARAT RASHTRA SAMITHI LEGISLATURE PARTY

**ASSEMBLY BUILDING, HYDERABAD - 500 004.**

Phone : 040 66101313, ext. 1257 & 1259 Cell : 9949411222


రాష్ట్ర ప్రజలకు నిజాలేమిటో తెలుసుకునే హక్కు ఉన్నది. కనుక శాసనసభలో ఈ అంశంపై చర్చకు అనుమతించాలని మేము విజ్ఞప్తి చేస్తున్నాము. అన్ని విషయాలు సవివరంగా రాష్ట్ర ప్రజలకు శాసన సభ వేదికగా చెబుదాం. శాసన సభ సెషన్ జరుగుతున్నది కనుక మీకు అనుకూలమైన రోజే ఈ చర్చను పెట్టండి అని కోరుతున్నాము.

ఈ అంశంపై శాసనసభలో సవివరమైన చర్చ జరిగితే నిజానిజాలేమిటో నిగ్గుతేలుతాయి.

ధన్యవాదములతో

తన్నీరు హరీష్ రావు

వేముల ప్రశాంత్ రెడ్డి

కాలేరు వెంకటేష్

కె.పి. వివేకానంద్

కల్వకుంట్ల సంజయ్

విజేయుడు

కె. పద్మారావు

చామకూర మల్లారెడ్డి

పల్లా రాజేశ్వర్ రెడ్డి

చింతా ప్రభాకర్